# అనియత విజ్ఞాన శాస్త్ర విద్య

1. ఏ రకమైన నియమ నిబంధనలు లేకుండా సైన్స్ పట్ల అవగాహన ఏర్పరిచి తద్వారా శాస్త్రీయ వైఖరి అభివృద్ధి చేయడానికి పాటిస్తున్న పద్ధతులు ఏ విద్యా కార్యక్రమాలకు సంబంధించినవి?

జ. అనియత విజ్ఞానశాస్త్ర కార్యక్రమాలు

2. ఎవరి ప్రకారం వైజ్ఞానిక సంఘాలు విద్యార్థులకు పని అనుభవం కలిగించే ప్రక్రియలు, బోధనకు ఉపకరించేవి?

జ. కొఠారి కమిషన్

3. కృత్యాత్మక బోధనోపకరణాలు అని వేటినంటారు?

జ. వైజ్ఞానిక సంఘాలు

4. నిష్ణాతుల ఉపన్యాసాలు వినడం, ప్రదర్శనలు పరిశీలించడం వల్ల విద్యార్థుల్లో పెంపొందేవి?

జ. శాస్త్రీయ వైఖరులు

5. తరగతిలో నిర్వహించలేని అందుబాటులో లేని క్లిష్టమైన ప్రయోగాలు నిర్వర్తించడానికి అనుకూలమైనవి?

జ. వైజ్ఞానిక సంఘాలు

6. వైజ్ఞానిక సంఘాలకు సాధారణంగా ఎన్ని రకాలుగా వర్గీకరించారు? అవి ఏవి?

జ. 2 1) సాధారణ సంఘాలు 2) ప్రత్యేక అభిరుచి సంఘాలు

7. సాధారణ సంఘాలు?

జ. సామాన్యశాస్త్ర సంఘం, భౌతిక శాస్త్ర సంఘం, రసాయన శాస్త్ర సంఘం, జీవశాస్త్ర సంఘం

8. అగ్రికల్చరల్ క్లబ్, ఫోటోగ్రాఫర్ క్లబ్, రేడియో క్లబ్, నేచర్ స్టడీ క్లబ్, ఏవియేషన్ క్లబ్ మొదలైనవి ఏ సంఘానికి సంబంధించాయి?

జ. ప్రత్యేక అభిరుచి సంఘాలు

9. ప్రత్యేకించి వ్యక్తుల అభిరుచులకు, జిజ్ఞాసకు, ప్రత్యేక శ్రద్ధతో ఏర్పాటు చేసుకునే సంఘాలు?

జ. ప్రత్యేక అభిరుచి సంఘాలు

10. వైజ్ఞానిక సంఘ స్థాపనకు కావలసిన అవసరాలు?

జ. 1) ప్రధానోపాధ్యాయుడి నుంచి అనుమతి 2) ఆర్థిక వనరులు
3) ఉపాధ్యాయులు, విద్యార్థుల సహకారం 4) సమయం

SAKSHI

11. వైజ్ఞానిక సంఘానికి మార్గదర్శకత్వం వహించేది?
జ. విజ్ఞానశాస్త్ర ఉపాధ్యాయుడు

12. వైజ్ఞానిక సంఘ నిర్వహణకు ప్రతిపాదకుడుగా వ్యవహరించేది?
జ. విజ్ఞానశాస్త్ర ఉపాధ్యాయుడు

13. వైజ్ఞానిక సంఘానికి పోషకుడుగా ఎవరు వ్యవహరిస్తారు?
జ. ప్రధానోపాధ్యాయుడు

14. వైజ్ఞానిక సంఘం కార్యనిర్వాహక కమిటీలోని సభ్యులు?
జ. 1) అధ్యక్షుడు 2) కార్యదర్శి 3) సహాయకార్యదర్శి 4) కోశాధికారి
5) గ్రంధాలయాధికారి 6) వస్తు సామాగ్రి భద్రకుడు 7) ప్రచార అధికారి
8) తరగతుల ప్రతినిధులు

15. క్లబ్ నిర్వహణకు కావలసిన వనరులన్నింటిని సమకూర్చడం ఎవరి బాధ్యత?
జ. పోషకుడు – ప్రధానోపాధ్యాయుడు

16. విద్యార్థుల్లో క్లబ్ పట్ల అభిరుచిని పెంపొందించే ప్రేరణ కలిగించేవారు?
జ. ప్రతిపాదకుడు – ఉపాధ్యాయుడు

17. విజ్ఞానశాస్త్ర సంఘం ద్వారా జరిగే కార్యకలాపాలన్ని ఎవరి ఆధ్వర్యంలో జరుగుతాయి?
జ. అధ్యక్షుడు

18. వైజ్ఞానిక సంఘ విజయానికి కారకుడు?
జ. సైన్స్ టీచర్

19. తరగతి, ప్రయోగశాలలో నిర్వహించలేని ప్రయోగాలను ఎక్కడ నిర్వహించడానికి వీలవుతుంది?
జ. వైజ్ఞానిక క్లబ్

20. క్లబ్ సభ్యులు ఏ మూల్యాంకనం ద్వారా క్లబ్ విజయాలను అంచనా వేయవచ్చు?
జ. అంతర మూల్యాంకనం

21. విజ్ఞానశాస్త్ర ఉపాధ్యాయులు ఏ మూల్యాంకనం ద్వారా క్లబ్ విజయాలను అంచనా వేయవచ్చు?
జ. బాహ్య మూల్యాంకనం

22. వైజ్ఞానిక సంఘం ఏర్పాటు, విధి విధానాలపై సూచనలు ఇచ్చింది?
జ. NCERT

23. వైజ్ఞానిక సంతలు అని వేటిని వ్యవహరిస్తారు?
జ. వైజ్ఞానిక ప్రదర్శనలు

24. విద్యార్థుల్లో వేటిని పెంపొందించడానికి NCERT వారు ప్రతి సంవత్సరం వైజ్ఞానిక ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నారు?
జ. శాస్త్రీయ వైఖరులు

25. జిల్లా స్థాయి ప్రదర్శనలో పాల్గొనేందుకు పునాదిగా ఏ స్థాయి ఉపయోగపడుతుంది?
జ. పాఠశాల స్థాయి

26. ఎవరి ఆర్థిక సాయంతో జిల్లా, రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహిస్తారు?
జ. SCERT, NCERT

27. బహుమతి పొందిన ప్రదర్శిత అంశాలు ప్రచార నిమిత్తం ప్రచురించే స్థాయి?
జ. జాతీయ స్థాయిలో

28. వైజ్ఞానిక ప్రదర్శనల ఏర్పాటుకు సంబంధించిన సమాచారాన్ని పాఠశాలలకు అందించే అధికారి?
జ. డి.ఇ.వో.

29. వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహణలోని సోపానాలు?
జ. 1) సన్నాహం 2) వ్యూహరచన 3) అమలు జరపడం 4) మూల్యాంకనం

30. విద్యార్థుల్లో పఠనాశక్తిని పెంపొందించడానికి అవసరమైనవి?
జ. గ్రంథాలయాలు

31. సరైన ఆలోచనా సరళికి దోహదం చేసేది?
జ. విస్తార పఠనం

32. లైబ్రరీ అనే పదం ఏ లాటిన్ పదం నుంచి వచ్చింది?
జ. లైబర్

33. లైబర్ అంటే?
జ. పుస్తకం

34. మొదటి దశలో విద్యార్థులకు అందించాల్సిన జ్ఞానం వేటి ద్వారా వస్తుంది?
జ. పుస్తకాల ద్వారా

SAKSHI

35. విద్యార్థి జ్ఞాన సముపార్జన కోసం ఉపాధ్యాయుడి తర్వాత ఎవరికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలి?
జ. గ్రంధాలయానికి

36. విజ్ఞానశాస్త్ర గ్రంథాలయంలో ఉండాల్సిన గ్రంథాలు?
జ. 1) నిర్దేశించిన పాఠ్య పుస్తకాలు 2) విజ్ఞాన శాస్త్ర ప్రయోగాలు 3) నేపథ్య గ్రంథాలు
4) నిఘంటువులు 5) పరిశీలనా గ్రంథాలు 6)ఉపాధ్యాయుల విజ్ఞానశాస్త్ర కరదీపికలు
7) వనరుల పుస్తకాలు 8) విజ్ఞాన శాస్త్ర పత్రికలు

37. మార్షల్ కావెన్‌డిష్ సిరీస్ గ్రంథాలు విజ్ఞానశాస్త్ర గ్రంథాలయంలో ఏ అంశానికి చెందుతాయి?
జ. విజ్ఞానశాస్త్ర ప్రయోగాలు

38. కెమిస్ట్రీ కథలు, లోహాల కథలు, బాలల విజ్ఞాన సర్వస్వం, విజ్ఞాన శాస్త్ర చరిత్ర వంటి అంశాలు విజ్ఞాన శాస్త్ర గ్రంథాలయంలో ఏ అంశానికి చెందినవి?
జ. నేపథ్య గ్రంధాలు

39. విజ్ఞాన సర్వస్వం అనే అంశం విజ్ఞాన శాస్త్ర గ్రంధాలయంలోని ఏ అంశానికి చెందినవి?
జ. పరిశీలనా గ్రంధాలు

40. మూడు నెలలకు ఒకసారి ప్రచురితమై వెలువడే విజ్ఞానశాస్త్ర పత్రికలు?
జ. విజ్ఞాన శిక్ష, స్కూల్ సైన్స్, విజ్ఞాన ప్రగతి

41. విజ్ఞానశాస్త్రానికి సంబంధించి స్కూల్ సైన్స్ పత్రిక రూపొందించేవారు?
జ. NCERT

42. నెలకొకసారి సైన్స్ రిపోర్టర్ పత్రికను వెలువరించేవారు?
జ. CSIR

43. విజ్ఞానశాస్త్ర ప్రగతి పత్రిక ఏ భాషలో ప్రచురితం అవుతుంది?
జ. హిందీ

44. విక్రం సారాబాయ్ సమాజ విజ్ఞాన కేంద్రాన్ని అహ్మదాబాదులో ఏర్పాటు చేసిన సంవత్సరం?
జ. 1966

45. ఎవరి జ్ఞాపకార్థం విక్రం.ఎ.సారాభాయి, 'విక్రం సారాభాయ్ విజ్ఞాన కేంద్రం' ఏర్పాటు చేశారు?
జ. జవహర్‌లాల్ నెహ్రూ

46. సైన్స్ న్యూస్ అండ్ పేపర్ అనే 'వాల్ పేపర్‌ను' ముద్రించే కేంద్రం?
జ. విక్రం సారాభాయ్ సమాజ విజ్ఞాన కేంద్రం

47. అంతర్జాతీయ సైన్స్ మ్యూజియం ఎక్కడ ఉంది?

జ. కలకత్తా

48. మోక్షగుండం విశ్వేశ్వరయ్య సైన్స్ మ్యూజియం ఎక్కడ ఉంది?

జ. బెంగళూరు

49. విజ్ఞానశాస్త్ర బోధనను పటిష్టం చేయడానికి విజ్ఞాన శాస్త్రపేటికలను రూపొందించింది?

జ. NCERT

50. గ్రామాల్లో విజ్ఞానశాస్త్ర విషయాలను ప్రచారం చేయడానికి NCERT ప్రవేశపెట్టిన ప్రయోగశాల?

జ. సంచార ప్రయోగశాల

51. జి.ఎం.సి. బాలయోగి సైన్స్ మ్యూజియం ఎక్కడ ఉంది?

జ. ఏలూరు

52. విజ్ఞాన శాస్త్ర గ్రంథాలు సాధారణ పాఠశాల గ్రంథాలయాల్లోనూ ఉండాలని పేర్కొన్నది?

జ. ఆలిండియా సైన్స్ సెమినార్

SAKSHI